పత్రికాప్రకటన కాకినాడ మార్చి 28, 2020.

వినియోగదారులకు నేరుగా ఇంటికే చేపలు, చికెన్, మాంసం అందించే ఏర్పాట్లు - జెసి లక్ష్మీశ

కాకినాడ నగరపాలకు సంస్థలో చేపలు, చికెన్, మాంసం తినే వినియోగదారులకోసం నేరుగా వారి కోరిన విధంగా ఇంటికి పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం కలక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో చేపలు, చికెన్, మాంసం అమ్మకం దారులతో జెసి లక్ష్మీశ కాకినాడ నగరపాల సంస్థ కమీషనర్ కె.రమేష్, అడిషనల్ ఎస్.పి కె.రమణ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కోవిడ్-19 ప్రభావం వలన లాగ్ డౌన్ లో వున్నందున ఇంటివద్దనే ఉన్న ప్రజల కోసం వారి ఇంటివద్దకే వారు తినే మాంసహారాలను సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అమ్మకం దారులు తాము నేరుగా వినియోగదారులు కోరిన విధంగా ఇంటివద్దకే సరఫరాచేయడానికి వస్తే వారికి తగిన గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అమ్మకం దారులు తమ ఫోను నెంబర్లను అందిస్తే వాటి ఫోను నెంబర్లను వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ రేటు కన్న ఒక మాదిరి రేటు పెంచి అమ్మడానికి ఈ విధానం ద్వారా అనుమతించడం జరుగుతుందని అధిక ధరలకు విక్రయిస్తే మాత్రం తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చేపలు, చికెన్, మాంసం విక్రయదారులు కాకినాడలోని వివిధ ప్రాంతాల వారిగా గాని నగరం మొత్తానికి వినియోగదారులు కోరిన విధంగా సరఫరా చేయడానికి ముందుకు వస్తే వారికి తగిన విధంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో చేపలు, చికెన్, మాంసం అమ్మకాలు జరుగుతున్నాయని ఈ అమ్మకాల్లో కూడా సామాజిక దూరం వినియోగదారులు పాటించాలన్నారు. అదే విధంగా అమ్మకం దారులు చేతుకు గ్లౌజులు, నోటికి మాస్కు తగిన విధంగా వైద్య నిబంధనలు పాటించాలన్నారు. మాంసం అమ్మకం దారులకు వారికి కావలసిన మేకలను కమేళాలకు చేరే విధంగా పోలీస్ శాఖ ద్వారా తగిన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలక్టర్ లక్ష్మీశ అమ్మకం దారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పలువురు అమ్మకం దారులు తమకు సౌకర్యాలు అందిస్తే వినియోగదారులకు ఇంటివద్దకే వారికి కావలసిన మాంసహారం అందిస్తామని సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు.

( సమాచార శాఖచే జారీ)

( సమాచార శాఖచే జారీ)